# మాయా బజార్

## డాక్టర్ సోమరాజు సుశీల

ఆదివారం తొమ్మిదవుతోంది. ఏనాడో పెద్దవాళ్లయి పోయిన నా పిల్లలు ఇంకా పక్కల మీదే దొర్లుతున్నారు. నాకు మాత్రం ఏ వారమైనా, వర్జమైనా తొమ్మిదికల్లా పని పూర్తి చేసి బయట పడాల్సిందే. ఆ అలవాటు కొద్దీ గబగబా వంట చేసి గంట కొట్టేపే ప్రయత్నంలో ఉన్నాను. నా కస్సలు చేతకానిదేమిటంటే ఏ పనైనా స్థిమితంగా చేయటం. ప్రతి పనీ ఎవరో తరుముకొస్తున్నట్లు చేసేస్తూ ఉండటం, ఆ హడావిడిలో ఎక్కడో చిన్న దెబ్బ తగుల్చుకుని అందరిచేతా చీవాట్లు తినడం! నా మీద ఎగిరేటప్పుడు మాత్రం ఇంటిల్లి పాదీ ఎక్కడలేని ఆపేక్ష చూపిస్తారు.

"ఒక కాఫీ చెప్పు!!"

"ఆ చెప్తా! అశేష దానదాసీ జనానికి!! ఇక్కడ చెప్తే వినేందుకెవరూ లేరని తెలిసి కూడా కాఫీ చెప్పమనడం దేనికి? ఇవ్వమనచ్చుగా! ఇంట్లో కూడా వినియోగమే! అయినా ఆది వారం కూడా తొమ్మిది లోపల నూటపదకొండు సార్లు కాఫీ తాగాలా?"

"ఇదుగో! నువ్వెలాగూ టిఫిన్లు చెయ్యవు. కాఫీ చెప్పడం కూడా ఏం కష్టం."

"ఆహా! ఎంత చులాగ్గా చెప్తున్నారు? టిఫిన్లు కూడా చెయ్యనట. ఇడ్లీ తప్ప మీరు తినరు, దోసె తప్ప చిన్నది తినదు, ఉల్లిపాయ వేస్తే అత్త గారు తినరు, వేయక పోతే పుత్రరత్నం తినదు, ఉండేది నలుగురు మనుషులు నలభై రుచులు. ఇక రోజూ పొద్దున్నే లేచి ఇడ్లీ, దోసె, వడ, పూరీ చేసుకుంటూ బ్రాహ్మణ ఫలహార మరియు భోజన శాల నడుపుకోవటమే, ఫ్యాక్టరీకి వెళ్లే పని లేదు. ఇంకా నేను నయం రెండు పూటలా వేడి వేడిగా వండి పెడుతున్నాను. సంతోషించండి. ఈ రోజుల్లో ఎంత డబ్బున్నా, ఆడవాళ్లకి వేరే పనులున్నా, లేక పోయినా అందరి ఇళ్ళలోనూ వంట ఒక్క పూటే తెలుసా?"

ఇంక ప్లేటు మార్చేశారు. "అవునూ! ఏమిటే ఈ వేళ డిఫరెంటుగా కనిపిస్తున్నావు?'

"నా కష్టార్జితం 550 రూపాయలు పోసి కొనుక్కొని ఆదివారం కదా అని మనసు పడి కట్టుకున్న కొత్తచీరకి ఈ పెద్ద మనిషిచ్చే కాంప్లిమెంటు. బాగుందంటే ఈయనకేమన్నా పరువు తక్కువా?"

"చీర కొత్తది"

"ఎవరు పెట్టారు?"

"ఎవ్వరూ పెట్టలా, నేనే కొనుక్కున్నా. ఏం బాలేదా?"

"ఫరవాలేదు! కానీ ఏదో కొత్తగా ఉంటేను."

వెనకాల నుంచి భారతి నవ్వుతోంది. "లేదయ్యా నిన్న చీరల సత్యం వచ్చాడు. ఎందుకమ్మగారు ఎప్పుడూ లేత రంగులే కడతారు? ఈ వెంకటగిరి కెంపు మీద గళ్లు అదిరిపోతున్నాయి. మీరు గాని కడితే అచ్చు లక్ష్మి దేవిలా ఉంటారని ఇచ్చి పోయాడు."

"పాపం! అసలు దేవత పేరు చెప్తే ఈవిడ కొనదని లక్ష్మి దేవి పేరు చెప్పి ఉంటాడులే!"

"ఇదిగో కాఫీ! 10.30కి వచ్చి భోజనం చేయండి. మధ్యలో నన్ను డిస్టర్బ్ చేయొద్దు, నన్ను చూడలేకపోతే కళ్లు మూసుకోండి."

ఈయన అన్నారని కాదు గానీ ఈ చీర కట్టుకున్నప్పట్నుంచీ నాకే నేనులా అన్పించడంలే. ఎవరేం చెప్పినా నమ్మేస్తానేమిటి? ఛ! ఇంకోసారి ఆ సత్యం మాటలు విని బుట్టలో పడకూడదు. అందుకే ఏదయినా కొనేటప్పుడు కాస్త ఎవరి సలహా అయినా తీసుకోవాలి. ఇలాంటి జరీ గళ్ళు, ముదురు రంగులు కట్టడం నా కస్సలు అలవాటు లేదు. మామూలుగా ఉదయం ఇంట్లోంచి బయటకొస్తే సాయంత్రం వరకు ఎన్ని పనులున్నా ప్రైమ్మిన్నిస్టర్ని కలవాలన్నా కూడా మళ్లీ వేషం మార్చడం పద్ధతి పెట్టుకోలేదు. అసలే నాది స్ఫురద్రూపం. నేను పనుల మీద కలిసే వాళ్లల్లో చాలా మంది అర్భకులుంటారు. అక్కడికీ వాళ్ళు ఝుడుసుకోకుండా ఉండాలని, సౌమ్యంగా కనిపించాలని లేత రంగులే కడతాను. వినయంగా వినపడ్డాలని, మాటి మాటికీ సార్ సార్ అని కూడా అంటుంటాను, అయినా అదేమిటో నాకుచాలా గర్వం అని పేరు పడిపోయా పదిమందిలో. ఈ జనాలు అహంకారానికి ఆత్మ విశ్వాసానికి చాలా డిఫరెన్స్ ఉంధంటే ఒప్పకోరు మరి.

హాల్లోంచి అత్తగారు కేకేస్తున్నారు, "అమ్మాయి! 'శ్రీ కృష్ణ' వస్తోంది, త్వరగా రా! అనిక్కి చేసుకో వచ్చులే ఏమన్నా వుంటే."

నాలుగు వారాల్నుంచి టీవీలో కుచేలుడి కష్టాలు చూపిస్తున్నారు, నాకేమిటో కలర్‌లో కష్టాలు చూస్తే నిజంగా కష్టాల్లా అనిపించవు. అందుకే కుచేలుడు వచ్చినప్పుడు అత్తగారి గదిలోను, కృష్ణుడు వచ్చినవుడు హాలులోను తిరుగుతూ ఎవరెవరి సౌజన్యం వల్ల ఆ సీరియల్ చూస్తున్నామో, వాళ్ళకి పూర్తి న్యాయం చేస్తున్నా.

ఇంతలోకే ఎదురింటి వాళ్ళ పాప నీల వచ్చింది, చేతిలో కత్తి పుచ్చుకుని.

'ఏమిటే కత్తుచ్చుకొచ్చావు, ఎవరి మీదకి."

"కాదాంటీ, మరేమో మా అమ్మమ్మ సోనీ బామ్మ నడిగి అరిటాకు పట్రమ్మంది, బామ్మకి కత్తి కనిపిస్తుందో లేదో నని నేనే పుచ్చుకొచ్చేశా."

ఇంతమంది మనవల్నెత్తిన ఈవిడ సోనీ బామ్మేమిటి! "సోనీ బామ్మేమిటే? తప్ప కదూ! కుక్క ముండకి బామ్మలాగా కన్పిస్తున్నారా?"

'కాదాంటీ, ఇది సోనీ ఇల్లు, మీరు సోనీ ఆంటీ, ఆయన సోనీ అంకుల్ అలాగే సోనీ బామ్మ."


దాన్ని వాగిస్తే ఇంకా ఏంమేం చుట్టరికాలు కలువుతుందోనని మాట్లాడకుండా టీవీ చూస్తూ కూచున్నా.

ఇంతలోకే ఆవిడందుకున్నారు "అరిటాకేందుకే మీ అమ్మమ్మకి? బొబ్బట్లు చేస్తోందా?" 'అవును బామ్మా తొమ్మిది బొబ్బట్లు చేస్తోంది."

'తొమ్మిదే! అన్నోటెందుకే అమ్మా?"

"నాకు, అమ్మమ్మకి, అమ్మకి, నాన్నకి 4 x 2 = 8+1 శ్రీదేవికి. బొబ్బట్లు చేస్తున్నారా అని బామ్మగారు అడిగితే చెప్పమంది అమ్మమ్మ."

నాకో పక్క వళ్ళు మండిపోతోంది. 'ఏమిటా పిల్లదానితో సొద, మీకెందుకా కాపీర్ణం! మనమేవన్నా బొబ్బట్లెరగని మొఖాల్లాగా కనిపిస్తున్నామా



ఆవిడకి."

"కాదే! దాన్ని వాళ్ళ అమ్మా, అమ్మమ్మా కలిసి, ఎలా పెంచుతున్నారో చూద్దామని అడిగానే."

"పదవే నీలా! ఈ టూత్‌పేస్టుల వాళ్ళు, క్రీముల వాళ్ళు వెళ్ళే లోపల భోజనాల బంతికి సరిపడా ఆకులు కోయొచ్చు."

ఆ వచ్చిన పిల్ల మొవ్వలాంటి ఆకు, రెండు చేతుల మీదా పరుచుకొని మధ్య మధ్యలో ముఖానికి ఆన్చుకుంటూ గెంతుకుంటూ వెళ్ళిపోయింది.

నా కళ్ళు టీపీ మీద ఉన్నాయి కానీ మనస్సు మాత్రం గురువారం నాడు భువనేశ్వర్ రైలెక్కిన మా సేల్స్ ఇంజనీర్ రవణ మీదే ఉంది. టెండర్ ఒపెనయి నెల్లాళ్ళయింది. అప్పుడు నే భువనేశ్వర్ వెళ్ళి అందర్నీ కలిసే వచ్చా. పర్చేజ్ సెక్షన్ వాళ్లతో మాట్లాడటంకూడా అయింది. మాదే అందరికన్నా లోయెస్ట్. ఈ టెండర్ ఎడ్వర్టైజ్‌మెంట్ కోసం ఆరు నెలలు కళ్లు కాయలు కాచేలా ఎదురు చూడగా చూడగా వచ్చింది. అలాంటి సిస్టమ్స్ మేం నాలుగేళ్ల నుంచి సప్లై చేస్తున్నాం. అన్నీ లక్షణంగా పనిచేస్తున్నాయి. చాలా మటుకు ఎసెంబుల్ కూడా చేసి రెడీగానే ఉంచాం. ఇంక ఆర్డరు రావటమే తరువాయి. "మొన్న ఫోన్ చేసి డాక్టర్ రాఘవ రావుగార్ని రిక్వెస్ట్ చేశా, కొంచెం తొందరగా ఫైనలైజ్ చేయండి సార్ అని."



## హిందీలో బావగారూ! బాగున్నారా!

తెలుగులో హిట్టయిన చిరంజీవి 'బావగారూ బాగున్నారా' సినిమాని హిందీలో తీయడానికి గీతా ఆర్ట్స్ వాళ్లు సన్నాహాలు చేస్తున్నారు. దీన్లో చిరంజీవి పాత్రని గోవిందా పోషిస్తుండగా, రంభ పాత్రని ఊర్మిళ, రచన పాత్రని నగ్మా చేస్తున్నారు. ఈ సినిమాకి డేవిడ్‌ధావన్ దర్శకత్వం వహిస్తున్నాడు. మంచి బ్రేకుకోసం చూస్తున్న నగ్మా తన అందాల్ని ఎలా చూపిస్తుందో వేచి చూడాల్సిందే!

"ఏమిటో మరి, ఎవర్నైనా పంపించండి అన్నారు."

"ఎందుకు స్టాక్ రెడీగానే ఉంది, ఆర్డర్స్ పోస్టు చేస్తే మనిషికిచ్చి వెంటనే సప్లై చేస్తానన్నాను."

"కాదమ్మా, స్పెసిఫికేషన్స్‌లో కొంత చిన్న మార్పు లున్నాయి, టెక్నికల్ పర్సన్‌ని ఎవర్నైనా పంపండి" అంటే వెంటనే రమణని పంపించా.

అతను మా దగ్గర మూడేళ్ల నుంచి చేస్తున్నాడు, డిప్లొమా హోల్డరే అయినా మంచి తెలివి గల కుర్రవాడు, చాలా కష్టపడతాడు, యింకెన్నాళ్ళు అతని సర్వీసెస్ మాకు ప్రాప్తమో! కొంచెం పనిలో చెయ్యి తిరగ్గానే, మాలాంటి చిన్న యూనిట్లలో పని చెయ్యడం, వాళ్ళకి పరువు తక్కువగాను, పురోభివృద్ధికి ఆటంకం గానూ కనిపిస్తుంది. ఏం చేస్తాం, దేశంలో నిజంగా ట్రైనింగ్ సెంటర్స్ అంటూ ఉంటే అవి మాబోటి వాళ్లు నడిపే చిన్న యూనిట్లే. అతణ్ణి వెళ్లి 'రాఘవ రావుగార్ని కలవగానే ఫోన్ చెయ్యమన్నా', నిన్న చేశాట్టగాని, నేను అప్పుడు బయటకి వెళ్ళాను.

"ఏం చెప్పాడు రాజా" అంటే

"అక్కర్లేని విషయాలు అడగద్దన్నారు గదమ్మా! అందుకని మీరు లేరని పెట్టేశా, మళ్లీ చేస్తావన్నారు."

ఇంత వరకు మళ్ళీ అలీగలీ లేదు. బహుశా ఆర్డర్ టైప్ అయి వుండదు, సోమ వారం దాకా ఉండమన్నారో, ఏమిటో? మళ్ళీ బోలెడు ఖర్చు. నా మనస్సంతా అందుకోబోయే ఆర్డర్ మీద, వచ్చే డబ్బుల మీదా, తీర్చబోయే అప్పల మీదా విహరిస్తోంది. బహుశా ఈ ఆర్డర్ వచ్చింది సార్ అని మా బ్యాంక్ వాళ్లకి చూపిస్తే, పేమెంట్ ఎప్పుడు వస్తుంది మేడమ్ అని అడుగుతారు కాబోలు. అసలు ఈ బ్యాంక్ వాళ్లని ఎవరు ట్రైను చేస్తారో?

'నీ కాల్మొక్కుతా దొరసానీ!!' పెద్ద బట్టల మూటతో ఒక పదిహేనేళ్ల కుర్రకుంక భుజం మీద చేయి వేసి ఆటో దిగి మా ఇంట్లోకి విజయం చేస్తోంది డెబ్బై ఏళ్ల లంబాడీ నారీ రత్నం జంగుబాయి.

ఆ మూట హాల్లో పడేసి అక్కడే గోడకానుకుని అక్కడే సెటిలయిపోయింది. మేం వెనకటికి అద్దె ఇంట్లో ఉన్నప్పుడు మా ఇంటికి దగ్గర్లో లంబాడీలు ఒక వంద కుటుంబాలు ఉండే వాళ్లు. ఆ రోజుల్లో ఆ వీధిలో మేం ఒక్కళ్ళమే టీవీ చూడ్డానికి ఎవర్నైనా రానిచ్చే వాళ్ళం. ఆదివారం సాయంత్రం అయ్యేటప్పటికి ఆ ఇళ్ళలోంచి బోలెడు మంది పిల్లా మేకా వచ్చి కూచుని సినిమా చూసి వెళ్లిపోయే వాళ్లు. పాపం మా అత్తగారు వాళ్ల కోసం వేరుసెనక్కాయలు, జంతికలు కూడా పెట్టేవారు. ఆ కుటుంబాలన్నింటికీ జంగూబాయే అధినాయకురాలు. ఆరుగురు ఆడపిల్లలు, ఆరుగురు మగ పిల్లల్ని సాక్షాత్తు కన్నతల్లి. చక్కచక్కటి పిల్లో కవర్లు, కుషన్ కవర్లు కుట్టి, వాళ్ల ఆడవాళ్ల చేత కుట్టించి అమ్ముతూ ఉండేది. అది తిరగని ఊరు లేదు, వెళ్లని ఎగ్జిబిషన్ లేదు. అన్నీ ఎంపోరియాలకి సప్లై చేసి కుటుంబ భారమంతా ఒక్క చేతి మీద మోసేది. కాని ఏమిటో ఎప్పుడూ దానికి డబ్బు ఇబ్బందులే. నెలకోసారి మా ఇంటికి వచ్చి మూటెడు కుషన్ కవర్లు పడేసి, 'చుట్టాలొచ్చారు కోళ్లు కోయాలని' రెండు మూడు వందలు పట్టుకుపోయేది. మళ్లీ రెండు రోజుల్లో వచ్చి డబ్బిచ్చి మూట పట్టుకుపోయేది. ఈ గోలేమిటి నాకు అని విసుగ్గా ఉన్నా, కుటుంబం కోసం అది పడే తాపత్రయం చూసి ఏమీ అనలేక పోయేదాన్ని. ఆ ఇల్లు వదిలేసి ఇరవై ఏళ్లు అయినా అది మాత్రం నన్ను వదల లేదు.

"ఏం తల్లీ! పొద్దున్నే నా మీద దండయాత్ర చేశావు, నేనిలా ఉండటం కూడా నీకు ఇష్టం లేదా?"

'నీ కాల్మొక్కుతా దొరసాని! అంత మాట అనకు."

'నేనే నీ కాల్మొక్కుతా కానీ, ఈ వాళ నన్ను దయతలచి వదిలేయి, నాకు ఉండేదే నెల కొక్క ఆదివారం, పైగా చేతిలో దమ్మిడీ లేదు, ఎంచక్కా ఏ జూబ్లీహిల్స్‌లోనో, బంజారా హిల్స్‌లోనో తిరక్క నా ప్రాణాలెందుకు తీస్తావు? మా ఇల్లు చూడు, ఎంత వాటంగా ఉందో! ఈ కొంపకి షోకు లెందుకు?"

"ఎట్ల జెప్తవు దొరసానీ, మనతావ పైన లేడికి పోతయి, నేనేమన్నా నిన్ను పైసలడిగిన్నా? నా పనితనం చూసి మెచ్చెటోళ్ళు గావాల. నేనందరింటికెందుకు బోత! ఇసుమంటి పని మెచ్చాల్నంటే దిమాక్‌తో బాటు దిల్ గూడా ఉండాలె. ఎన్ని దినాలనంది నిన్ను సూద్దామని గుబులయింది. కానీ ఒక్కటే కాళ్ళు నొప్పులు. చేతనయిత లేదు, సిన్న అల్లుడు ఆటో తీసిండు, పోయిరావే అత్తా అని ఈన్నిచ్చి తోలిచ్చిండు."

'ఏం నీ కొడుకు లేమయినారు?'

"ఏం కొడుకులు దొరసానీ! కూసోమంటే నించుంటరు, నించోమంటే కూసుంటరు. అండ్ల పెండ్లాలు నడవమంటే పరుగులు పెడతరు, దూపయితుంది, ఓ బిడ్డా బారాతి జర నీళ్ళు పోయి నాయినా, సక్కెర వేయమాకు బేటా".

వెంటనే ఇకిలించుకుంటూ భారతి నాలుగు బ్రెడ్డు ముక్కలు, రెండు మగ్గుల చాయి తెచ్చి, వాళ్ళ పక్కన పెట్టి నూట విప్పసాగింది.

చచ్చేంరా జీవా! ఇక పన్నెండయినా సరే ఏదో ఒకటి కొనకుండా ఇది నన్ను వదలదు. ఎప్పుడూ మూడు నాలుగు నెలలకొకసారి పెద్ద మూటతో ఆదివారమో, మరి ఏ పండగ రోజో ప్రొద్దున్నే వచ్చేస్తుంది. ఇంక ఆవాళ నాకు అవసరం ఉన్నా లేకపోయినా, చేతిలో డబ్బున్నా లేకపోయినా, ఓ రెండు బెడ్ స్ప్రెడ్స్ నాలుగైదు కుషన్ కవర్లు, మా కోసమే తను కుట్టానని చెప్పి, అదే సెలెక్ట్ చేసి అదే ధర నిర్ణయించేసి, డబ్బులకెప్పుడొచ్చేదీ తేల్చేసి, అవి హాలులో దివాను మీద పడేసి వెళ్ళిపోతుంది.

ఇంతలోకే తన సిగరెట్టు పెట్టె ఏమయిపోయిందోనని వెతుక్కుంటూ ఈయన హాలులోకి వచ్చారు!

"ఏందొరా! మంచిగున్నావా! మా ముసలోడు నిన్న రోజా యాద్ చేస్తడు, నువ్విచ్చిన అంగీలు జూసుకుని!"

"ఏం నువ్వు కూడా మీ ఆయనకి ఏం కొనవా?"

"ఏం కొనాలి దొరా! అంతా ఆగమయిపోయే! సిన్నోడు ఏ పనీ చేస్త లేడు, మొన్న వాడి బిడ్డకి పెండ్లి చేసిన. ముప్పయి వేలయినయి. మా ఆడోళ్ళు మునపటి లెక్క పనిచేస్తలేరు, మొన్న డిల్లీలో వారముండి వచ్చినం.యిరవై వెయ్యుల సరుకు కూడా పోలే. వూకే సూస్తరు బోతరు, సూస్తరు బోతరు, యిదే సర్కారోళ్ళ అంగట్లో పెడితే ఎంతంటే అంతిచ్చి కొంటారు. నీ కాల్మొక్కతా రెండంగీలియ్యావా?"

ఇంకేముంది ఈయనకి నేను తప్ప ప్రపంచంలో ఆడవాళ్ళంటే ఎక్కడలేని జాలి. అందులోనూ కష్టపడే ఆడవాళ్ళంటే ఆయనకి చాలా గౌరవంట. మరి నేనే కేసో? రెండు శుభ్రమైన చొక్కాలు పట్టుకొచ్చి యిచ్చేశారు. నేను లోపలకెళ్ళి వేసు

కున్నా! మీకేమిటి దాన్ని చూస్తే అంత యిది. మనకన్నా బాగానే ఉంది తెలుసా? ఒక్క రూపాయి అప్ప లేదు ఊరికే పేదరువులు అరుస్తుంది. దాని మాటలు నమ్మకండి.

"పోన్లెస్తూ! పెద్దది మసింటికొచ్చింది, ఏదో ఒకటి తీసుకుని పంపేసి నాకు వడ్డించు".

బయటకొచ్చా! చిన్నదానికి వ్వన్నిస్తోంది. "సూడు కోడలు పాపమ్మా! ఈ పింకు మీద అందరూ బులుగు బాగుండదన్నారు. నేనే డిజైను పుస్తకాలలో సూసి ఏసి మన అమ్మిక పాపమ్మ కోసం మూడు నెల్ల సంది కుట్టుకొచ్చిన ఇసుమంటి పని ఏడనన్నా సూపియ్యి. మొన్న శాలిని రెడ్డమ్మ వచ్చి అడిగితే కూడా ఇయ్యలే. మన పాపమ్మ ఆడ ఇది వాడిందంటే ఇక మనకన్ని అమ్మిక ఆడార్లే!"

"ఇంతకీ ఎంత చెప్తున్నావు?"

"అందరికీ పన్నెండు వందలు. మనకయితే 1120. ఇగో దొర్సానీ నే పోతన్నా, బుదారం నాడు ఈ పిల్లగాని దోలిస్త. జర మసిలోన్ని దవాఖానకు కొంచపోవాలె", ఇవ్వవలసిన డబ్బు తల్చుకుని నా ప్రాణం విలవిల్లాడినా ఆ అందమైన బెడ్‌స్ప్రెడ్‌ని అమ్మికా పాపమ్మనీ తల్చుకునేటప్పటికీ నాకు బుర్ర పనిచేస్తేగా? ఈ లోపలే అది మూట కట్టేసి చల్ బేటా అని ఆటో ఎక్కి తుర్రుమంది. నిజంగా దీనికి మార్కెటింగ్‌లో గౌరవ డాక్టరేట్ ఇవ్వచ్చు. ఎవరికైనా చెప్తామేమిటి?

పన్నెండు కల్లా అందరి భోజనాలయిపోయాయి, ఏం మాట్లాడుతున్నా, ఏం చేస్తున్నా, నా మవ స్వంతా భువనేశ్వర్ నుంచి రావాల్సిన కాల్ మీదనే వుంది. ఇంతలోనే ఫోన్ మోగింది.

"మేడమ్ మా యం.డి. మిసెస్ అనిత అగర్వాల్ మాట్లాడుతారట, లైవ్‌లో ఉండండి."

పది నిమిషాలు ఫోన్ పట్టుకుని వేళ్లాడాక అవతలి నుంచి వినిపించింది.

"హలో గుడ్‌డే డాక్టర్, నాకు కంగ్రాట్స్ చెప్పండి"

"ఏమిటి విశేషం?"

"మొన్న యామ్‌స్టర్‌డామ్ ట్రేడ్‌ఫేర్‌లో మేం పార్టిసిపేట్ చేశాం కదా! ఇప్పుడే మా ఎక్స్‌పోర్ట్స్ జీ. యం. కాల్ చేశారు, మాకు 2 మిలియన్ యు.ఎస్. డాలర్స్ కాంట్రాక్ట్ వచ్చిందట. మనం రాత్రి అంజుమన్‌లో డిన్నర్‌కి కలుద్దాం. 8.30 షార్ప్. మీ దిల్ (డాటర్-ఇన్-లా)ని కూడా తీసుకురండి. నాకూ ఆవిడకీ ఎందులోనూ సాపత్యం లేకపోయినా, అందర్నీ ఏకం చేసే లయనెస్ క్లబ్బుల పుణ్యమా అని, ఇంట్లోనే పి.ఎ. పెట్టుకోగల స్తోమత ఉన్న వాళ్ళు కూడా నాకు బాగా పరిచయం అయ్యారు.

ఇంక ఫోన్ వచ్చేటట్టు లేదులే అని అన్నీ సర్దుకుని మధ్యాహ్నం నిద్రకు ఉపక్రమించా, ఎవరో గాని చాలా కరెక్ట్‌గా చెప్పాడు, మిత్రులెవ్వరు భోజనాల వేళ, శత్రువులెవ్వరూ నిద్ర వేళ వస్తారని. నిజమేనంటూ మోగింది ఫోన్ మా సేల్స్ ఇంజనీర్ దగ్గర్నుంచి.

భువనేశ్వరేమోననుకుని గట్టిగా అరుస్తున్నా "ఏమిటి నిన్నా మొన్నా చెయ్యలేదు",

"నెమ్మదిగా మాట్లాడండి మేడమ్, నేను హైదరాబాద్ నుంచే మాట్లాడుతున్నా!"

"అదేమిటి! ఎప్పుడొచ్చారు? ఆర్డర్ ఇచ్చారా?"

'మనకి రాలేదు మేడమ్, సెకెండ్ లోయస్ట్‌కి ఇచ్చారు".

'అదేమిటండీ, మనకన్నా 10 శాతం ఎక్కువకెలా ఇచ్చారు?"

"మీతో మాట్లాడారుట కదా మేడమ్".

'మన స్పెసిఫికేషన్స్ , కొంచెం మార్చామన్నారు, సరే మీరెటూ వెళుతున్నారు కదాని మనిషొస్తున్నాడు కదా అన్నాము".

"అది కాదు మేడమ్, మీరు అర్థం చేసుకోలేదు. మేమేమన్నా చెప్తే మీకు కోపం వస్తుంది. ఆయన మీకు బాగా తెలిసిన వాళ్ళన్నారు!"

"అవును! ఎన్నో ఏళ్ళ నుంచి సప్లై చేస్తున్నాము కదా, బాగానే తెలుసు'

"ఏం లాభం మేడమ్, అవతల వాళ్ళు వాళ్ళ అబ్బాయికి స్కూటర్ కొనిచ్చారు, ఆయన నన్ను చూసి పైగా కేకలేశారు, టూ అవర్స్ వెయిట్ చేస్తే కానీ, నాకు ఇంటర్వ్యూ కూడా ఇవ్వలేదు. 'మీది ఫినిష్ బాగా లేదయ్యా, సర్వీసింగ్ ఫెసిలిటీస్ కూడా సరిగ్గా లేవు. మీ మేడమ్‌తో చెప్ప అన్నారు. అక్కడ నుంచి మళ్ళీ ఫోన్ ట్రై చేస్తే మీరు కలవలేదు మేడమ్, అందుకని వచ్చేశా"

'సర్లెండి, రేపు ఆఫీసులో కలుద్దాం" అని ఫోన్ పెట్టేశాను.

ఏమిటీ దారుణం, ఎంతో పెద్ద మనుష్యులు అనుకున్న వాళ్ళు, ఎలా చెయ్యగలుగుతున్నారు ఇలా, అంత పెద్ద సైంటిస్ట్‌ని ఇదుంచండి సార్ అని ఎలా అనగలను? అక్కడికీ ఏదన్నా గిఫ్ట్ కొందామనుకుంటే, నే వెళ్ళే రోజున బ్యాంకులో డి.పి. లేకపోయింది. రా మెటీరియల్స్, వర్కర్లు ఉంటే ఇండస్ట్రీలు నడుస్తాయనుకుంటారు మా బ్యాంకు వాళ్ళు. ఎంత పొరపాటు జరిగిపోయింది, కల్పవృక్షం లాంటి డిపార్ట్‌మెంట్ పరాధీనమయిపోయింది. నాతో మాట్లాడాను మాట్లాడానంటారు, నాతో ఏం మాట్లాడారు? ధరలెక్కువయ్యాయి, కష్టంగా ఉంటోంది మేడం అన్నారు. నేనేమన్నాను గవర్నమెంటుకేం కష్టమండి, అయినా మాదే లోయస్ట్ కదా అన్నాము, అంటే...అంటే ఏంటో అనుకున్నాను, ధరలెక్కువయ్యాయంటే, అంత పెద్ద ఆఫీసరు! ఛ!, నన్ను ట్యూబ్‌లైట్ అని అందరూ ఎందుకు పిలుస్తారో అప్పుడు అర్థమయింది. దేవుడా! నన్ను అనితా అగర్వాల్లాగా కాకపోయినా, జంగూబాయి లాగా అయినా పుట్టించకుండా, బొత్తిగా బిజినెస్ భాష రాని టెక్నోక్రాట్ లాగా ఎందుకు పుట్టించావురా?



## తగ్గిన మహిమా చౌదరి జోరు

అట్టహాసంగా విడుదలైన సుభాష్‌ఘాయ్ 'పరదేశ్' తరువాత వార్తల్లో తప్ప సినిమాల్లో పెద్దగా కనబడని మహిమా చౌదరిని ఇదే విషయం అడిగితే, 98లో లేవు గానీ, 99లో చూసుకోండి వరుసగా సినిమాలే సినిమాలు అని, రాజ్‌కన్వర్ 'దాగ్', పార్థోఘోష్ 'దిల్‌కే ఆస్ పాస్' పోలీగ్రామ్ వారి 'ప్యార్ కోయీ ఖేల్' అంటూ పెద్దలిస్టే చెప్పింది.



## సంజయ్‌దత్ మార్పుడు వ్యవహారం

సంవత్సరం క్రితం పెళ్లి చేసుకున్న రియాపిళ్లైతో వ్యవహారం బెడిసి కొట్టేలా చేసుకుంటున్నాడు సంజయ్‌దత్. ఎనిమిదేళ్ల క్రితం కలిసిన కునేగా సెంటు లాంటి 'కునిక' అనే పిల్ల కాని ప్రౌఢ, మాజీ ప్రియుడు కుమార్‌సానుని ఛీ కొట్టి నానా రకాలుగా ప్రయత్నించి చివరికి సంజయదత్‌ని ముగ్గులోకి దించగల్గింది. కానీ సంజయ్‌దత్‌తో వ్యవహారం క్రొత్తగా జీనులేని గుర్రంమీద స్వారీ చేసినట్లుగా ఉందని చెప్తోంది.